మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 5 సెప్టెంబరు 2024


### సీసీఎస్ పోలీసులకు పట్టుబడిన వడ్ల లారీలపై

# కేసు లేదట..!



- అనుమానాస్పదంగా సివిల్ సప్లయ్ పోలీసు అధికారుల పనితీరు...?
- లారీలను తప్పించేందుకు వడ్ల మాఫియా ప్రయత్నాలు
- పట్టుబడింది పామాపురంలో... కోస్గి నుంచి వస్తున్నట్లుగా చెబుతున్న అధికారులు

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో బుధవారం వనపర్తి జిల్లా సీసీఎస్ పోలీసులు రెండు వరి ధాన్యం లారీలను అదుపులోకి తీసుకున్నారు. ఆత్మకూరు మండలంలోని ఒక రైస్ మిల్లు నుంచి ప్రభుత్వ వరి ధాన్యాన్ని అక్రమంగా కర్నూల్‌కు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో వనపర్తి సీసీఎస్ పోలీసులు కాపు కాసి వడ్ల లారీలను పట్టుకున్నారు. పట్టుబడిన వడ్ల లారీల డ్రైవర్ల దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో సీసీఎస్ పోలీసులు కొత్తకోట పోలీసులకు రెండు వడ్ల లారీలను అప్పగించారు. కొత్తకోట ఎస్ఐ మంజునాథ్ రెడ్డి సివిల్ సప్లయ్ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా బుధవారం రాత్రి 8 గంటల వరకు వడ్ల లారీలపై ఎలాంటి కేసు గానీ, చర్యలు గానీ తీసుకోలేదు. సివిల్ సప్లయ్ అధికారులు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని పోలీసులు చెబుతుండగా సివిల్ సప్లయ్ అధికారులు మాత్రం వడ్ల లారీలు కోస్గి మార్కెట్ నుంచి రైతుల పేరుతో వడ్ల లారీలను తీసుకువస్తున్నట్లు చెబుతున్నారు. టీఎస్ 06 యుబి 1406, ఏపీ 24 టిబి 2099 నెంబర్ గల లారీలు పట్టుబడింది పామాపురం గ్రామంలో అయితే అధికారులు మాత్రం కోస్గి నుంచి వస్తున్నట్లుగా చెబుతుండడం విశేషం. వాస్తవంగా వడ్ల లారీలు కోస్గి నుంచి వచ్చినట్లయితే జాతీయ రహదారి మీదుగా వడ్ల లారీలు రావాల్సి ఉంటుంది. పట్టుబడిన సమయంలో అనుమతి పత్రాలు లేకపోయినప్పటికీ సాయంత్రం వరకు అధికారులు మాట మార్చి కోస్గి నుంచి వడ్లను తీసుకువస్తున్నట్లుగా చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఆత్మకూరు మండలంలోని పామాపురానికి అతి సమీపంలో ఉన్న ఒక గ్రామంలోని రైస్ మిల్లు నుండి వరి ధాన్యాన్ని లోడ్ చేసుకుని అక్రమంగా బయటికి తరలిస్తున్నట్లు తెలుస్తుంది. సివిల్ సప్లయ్ అధికారులు మొదటగా కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేయాల్సి ఉన్నప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులను లారీల యజమానులు మేనేజ్ చేసి కాగితాలు సృష్టించి కేసు నుండి తప్పించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకుని లారీలు ఎక్కడి నుంచి వచ్చాయి అనే విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.



2లో

# ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించాలి

- తక్షణ సాయం కింద నిధులు కేటాయించాలి
- వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది
- విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు చేయడం సరికాదు

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కొల్లాపూర్ నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. మూడు రోజుల క్రితం కురిసిన అతి భారీ వర్షాలతో నాగర్ కర్నూల్ జిల్లా అతలాకుతలమై, ఆస్తి, పంట నష్టం జరిగిన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరధిలోని చౌట బెట్ల, నర్సింగరావుపల్లి, తాళ్ల నర్సింగాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ముంపుబారిన పడ్డ పంట పొలాలు, కోతకు గురైన రోడ్లను, తెగిపోయిన బ్రిడ్జిలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను పరిశీంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన బాధిత రైతులను ఓదార్చారు. పశు నష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టంపై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చా రు. అధికారులు చేయాల్సిన పనులు త్వరగా పూర్తిచేయాలని, రోడ్ల మరమ్మతు పనులు తాతాలికంగా పూర్తి చే సి రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడు చూడని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో వరద బీభత్సం సృష్టించింది,



మిగతా 2లో

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికతనికి చేసిన జిల్లా కలెక్టర్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ బుధవారం ప్రకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. అంతేకాక చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఏ సమస్యతో వచ్చారని పరీక్షలు నిర్వహించారా మందులు ఇచ్చారా అని అడిగారు. అనంతరం పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శివకాంత్‌తో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికిపి హెచ్‌సిలోకి నీరు రాగా ఆ నీటిని వెంటనే తీయించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. పీహెచ్ సి రెనోవేషన్ పనులు మార్చిలో నిలిచిపోయాయని, ఆ పనులను పూర్తి చేయించాలని కోరగా, పరిశీలించి తగు చర్య తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు .ఆసుపత్రికి ఎలాంటి కేసులు వస్తున్నాయని కలెక్టర్ ఆరా తీశారు .బుధవారం ఎన్ని ఫీవర్ కేసులు వచ్చాయని అడగగా 15 వరకు వచ్చాయని డాక్టర్ చెప్పారు.డెంగ్యూ జ్వరాల వివరాలు అడిగినప్పుడు ఆగస్టు నెలలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని, సెప్టెంబర్ లో ఒక కేసు వచ్చినట్లు వైద్యాధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు .మేలో తప్ప చికెన్ గునియా కేసులు నమోదు కాలేదని ,బుధవారం జిల్లా కలెక్టర్ పిహెచ్ సికి వచ్చే సమయానికి 115 మంది ఔట్ పేషెంట్లు రాగా, సరాసరిన ప్రతిరోజు 110 మంది వస్తున్నారని తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల వెనుక ఉన్న మురికి కాలువ నుండి నీరు పోవడం లేదని, ఇబ్బంది ఉందని, మిషన్ భగీరథ పైపులైను లీకేజీ అవుతున్నదని, వర్షం వచ్చినప్పుడు పాఠశాల మైదానంలోకి నీరు వస్తున్నదని మొరం వేయించాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే డ్రైను పనిని పూర్తి చేయాల్సిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు . అలాగే మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ని తక్షణమే అరికట్టాలని అన్నారు. వర్షపు నీరు పాఠశాల ఆవరణలోకి రాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణను, డార్మెటరీని పరిశీలించి వాటిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, ఫ్లోరింగ్ నుపరిశీలించారు. కాగా సంపు నిర్మాణంలో ఉండగా, త్వరితగతిన పనులు పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే తాగునీటి ఆర్ ఓ ప్లాంటు సైతం పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు నాయక్ వైద్యాధికారి డాక్టర్ శివకాంత్, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, ఎంపీడీవో గీతాంజలి. తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజల్లో నమ్మకం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట మేజర్ న్యూస్:** రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందించే సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరై రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రిజిస్టర్, మందుల నిల్వ తదితర వాటిని పరిశీలించారు. ఆస్పత్రిలో అపరిశుభ్రత, వాచ్ మెన్ రోగులకు చికిత్స చేస్తుండటం చూసిన కలెక్టర్ వైద్య సిబ్బందిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ధన్వాడ మండలం పాతపల్లి వాగును కలెక్టర్ పరిశీలించారు. ఇటీవలే కురిసిన జోరు వానలో పాఠశాల విద్యార్థులు ప్రమాదకరంగా వాగు దాటిన ఘటనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వర్షాల సమయంలో పిల్లలను పాఠశాలలకు పంపించరాదని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ తహసిల్దార్ సింధుజ, ఎంపీడీవో సాయి ప్రకాష్, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందం, పీ ఆర్ ఏ ఈ, ఆసుపత్రి వైద్యులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
5 సెప్టెంబరు 2024

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి - ఎస్సై పబ్బతి రమేష్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రం లోని బుధవారం తన పోలీస్ కార్యాలయం లో ఎస్సై పబ్బతి రమేష్ శాంతి గణేష్ కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై పబ్బతి రమేష్ యువజన సంఘాలను,గణపతి ప్రతిష్టించే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, రాబోయే గణేష్ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టాత్మక,నిమజ్జన ఊరేగింపు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.శాంతి భద్రతల విషయంలో అన్ని గ్రామాల ప్రజలు తమకు సహకరించాలని కోరారు.విగ్రహం ఎత్తు,ఎక్కడ, ఎప్పుడు నిమజ్జనం చేస్తారో పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువు నిండికుండలా ఉన్నాయని నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దీంతో తగిన భద్రతా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.విద్యుత్, రెవెన్యూ,ఇరిగేషన్,గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండపాల వద్ద రాత్రి సమయాల్లో ఉండే విధంగా తగిన ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన గ్రామీణ వికాస్ బ్యాంకు నందు పనిచేస్తున్న గుజ్జుల కృష్ణయ్య అనారోగ్య రీత్యా చనిపోయిన విషయం తెలుసుకున్న డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల నిమిత్తం దాహన సంస్కరణలకు హాజరు కాకపోవడం వల్ల ఈరోజు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,పి.ఎ,భాస్కర్,పాతపపల్లి చంద్రశేఖర్, గడ్డం వినోద్, గుమ్మడం కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిబాబు కృష్ణయ్య, శ్రీను, గ్రామస్తులు మాజీ సర్పంచ్ పాపన్న, రాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి. ఎస్సై



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులు జిల్లా ఉన్నత అధికారులు ఆరదేశానుసారం నిబంధనలు పాటించాలని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు విగ్రహం ప్రతిష్టాపనకు పోలీస్ స్టేషన్లో ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పటిష్టమైన మండపం నిర్మించాలని ఈదురు గాలుల వల్ల కూలిపోయే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని మండపంలో జంతువులు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారుల అనుమతితో విద్యుత్ సరఫరాను నాణ్యమైన తీగలను ఉంచాలని విగ్రహ ప్రతిష్ట వివాదం ఉన్నచోట రోడ్ల మధ్య నిర్మించవద్దని గణేష్ విగ్రహాల దగ్గర నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండవలెనని నిమజ్జనం రోజు ఊరేగింపులో మద్యం సేవించి డాన్సులు అలాంటివి చేయవద్దని గణేష్ నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను ఈతరానీ వారిని నిమజ్జనం వద్దకు తీసుకెళ్లరాదుని గణేష్ నిమజ్జనం ఊరేగింపులో వాహనం నడిపి వారికి తప్పనిసరి లైసెన్స్ ఉండాలని ఎస్సై తెలిపారు.

## లారీ ఢీకొని బొలెరో వాహన డ్రైవర్ మృతి...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బుధవారం ఉదయం బాలానగర్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ లారీ ఢీకొని బొలెరో వాహన డ్రైవర్ వ్యక్తి మృతి చెందిన ఘటన ఇది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం పోతిదొడ్డి గ్రామానికి చెందిన శివయ్య (32) (ఏపీ 39వి ఈ 4878) గల బొలెరో వాహనంలో టమాటాలు తీసుకొని హైదరాబాద్ బయలుదేరాడు. బుధవారం తెల్లవారుజామున బాలానగర్ మండల కేంద్రంలో ముందుకు కదులుతూ.. ప్రయాణిస్తున్న లారీని.. శివయ్య వేగంగా ఢీకొట్టాడు? దీంతో శివయ్య బొలెరో వాహనంలో తీవ్ర గాయాలతో చిక్కుకుపోయాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని.. శివయ్యను బయటకు తీశారు. 108 సిబ్బంది పరీక్షించగా.. శివయ్య అప్పటికే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మత్తుకు చిత్తవుతున్న యువత పై దృష్టి సారించండి

**- విద్యార్థి, యువతే లక్ష్యం గా పెట్రేగిపోతున్న మత్తు మాపియాకు అడ్డుకట్టావేయాలి - విద్యా సంస్థల వద్ద నిఘా పెంచండి**

**- మత్తు పదార్థం నిర్మూలిద్దాం సమాజం కాపాడుకుందాం - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** గంజాయ్.ఎంజాయ్ అంటూ మత్తు పదార్థాలకు బానిసవుతున్న విద్యార్థి, యువత ను కాపాడి రేపటి భారతావనిని నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలకపల్లి మండల కేంద్రంలోని శివగంగ ఫంక్షన్ హాల్ లో సెమినార్ మాట్లాడుతూ విద్యాలయాలను అడ్డాగా చేసుకొని విక్రయదారులు విద్యార్థులు, యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి మత్తు పదార్థాలు అలవాటు చేస్తుంటే మరికొందరిని మత్తు పదార్థాల రవాణాకు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లోని విద్యార్థులపై ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే గంజాయి విక్రయిదారులు విద్యాలయాలు, హాస్టల్స్ ను అడ్డాలుగా మలుచుకుంటున్నారన్నారని తెలిపారు. విక్రయిదారులు కొన్ని అడ్డాలను ఎంచుకొని అడ్డాలకు గంజాయిని అందజేస్తున్న పరిస్థితి దారుణంగా ఉందన్నారు. హాస్టల్ విద్యార్థులు, విద్యను అభ్యసిస్తున్న బాలురు, ఉపాధి లేక ఖాళీగా ఉంటున్న వారిని ఎంచుకొని గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్నారని ఇది అత్యంత దాయనీయమని పేర్కొన్నారు. కొద్ది సమయం కేటాయిస్తే ఎక్కువ డబ్బు వస్తుండడంతో విద్యార్థులు, యువకులు రవాణాకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఎడ్యుకేషన్ హబ్ గా నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల ప్రాంతం అవతరిస్తున్న తరుణంలో నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి ఎక్కువ శాతం విద్యార్థులు వస్తుండడంతో విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆసరాగా చేసుకొని విద్యార్థులను యువకులను మత్తులో దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి విద్యాలయాల్లో నిఘ పెంచి విద్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్, డాక్టర్ సంధ్య రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఏ ఐ ఎస్ ఎఫ్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశమని ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు శంకర్ గౌడ్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ రెడ్డి, కేకే రెడ్డి స్కూల్ ప్రిన్సిపాల్ బాలు, శాంతినికేతన్ తిరుపతయ్య, సిద్ధార్థ స్కూల్ రాము, ఉపాధ్యాయులు పరశురాం, 600 మంది విద్యార్థులతో సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్సైజ్ ఎస్సై జనార్దన్ మాట్లాడుతూ తెలకపల్లి ప్రాంతంలో గంజాయి విపరీతంగా పెరిగిపోవడం జరిగింది, డ్రగ్స్ ని నిర్మూలించడానికి పోలీస్ శాఖ చాలావరకు కృషి చేస్తూ నిర్మూలించడం జరుగుతుంది డ్రగ్స్ గంజాయి కేసులో దొరికిన వాళ్ళని కౌన్సిలింగ్ ఇచ్చి మారే విధంగా సమాజంలో ఒక ఉన్నత హోదా కల్పించే ప్రయత్నం పోలీస్ డిపార్ట్మెంట్ చేస్తుందని తెలపడం జరిగింది. డాక్టర్ సంధ్యారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యువత విపరీతంగా డ్రగ్స్ కు బానిసై తమ ఆరోగ్యాన్ని అస్తవ్యస్తం చేసుకుంటున్నారు, గంజాయి కేసులో వచ్చిన వాళ్ళని మేము పరిశీలించడం జరిగింది ఆరోగ్యము చాలావరకు బాడీలో ఒక పార్ట్స్ డ్యామేజ్ కావడం జరిగింది కాబట్టి ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి ఆహారం తీసుకుంటూ మీ యొక్క జీవితాన్ని కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఏమన్నా డ్రగ్స్ సంబంధించిన పేషెంట్లు వస్తే తక్షణమే మా హాస్పిటల్ లో చికిత్స అందిస్తామని తెలియజేయడం జరిగింది. యువతకు విద్యార్థులకు అండగా ఉంటామని తెలపడం జరిగింది. సెమినార్ అనంతరం వచ్చిన ముఖ్య అతిథులకు సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు శివ కల్పన స్వరూప నితిన్ తరుణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరిస్తాం

## - నాగర్ కర్నూల్‌లో కోటి రూపాయలతో సంస్కృతిక భవనం - మంత్రి జూపల్లి




**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో సాంస్కృతిక భవన్లో ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా నాగర్కర్నూల్ పట్టణంలోని సుఖ జీవన్ గార్డెన్స్ లో నాగర్ కర్నూల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సాంకేతిక పరిజ్ఞానం జరుగుతున్న క్రమంలో వృత్తిపరంగా ఫోటోగ్రాఫర్లు కూడా అప్డేట్ కావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అప్పుల కుప్పగా మారిందని గడిచిన 10 సంవత్సరాలలో చేసిన అప్పుకు ప్రతినెల 5 వేల కోట్ల వడ్డీ కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని మంత్రి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లో కొత్త అప్పులు చేయక తప్పడం లేదని చేసిన అప్పుల్లోంచి 40 వేల కోట్లు ఇప్పటివరకు వడ్డీకే చెల్లించడం జరిగిందని రైతు రుణ వాసుకి 20వేల కోట్లు అయిందని అన్నారు. గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాల ద్వారా ప్రజలకు సహాయం అందిస్తున్నామని మంత్రి అన్నారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఫోటోగ్రాఫర్లు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి అన్నారు. గ్రామాలలో కుల సంఘాలకు ఇచ్చిన కమ్యూనిటీ భవనాలు చాలా గ్రామాల్లో నిరుపేయంగా ఉన్నాయని వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటాను వారి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర నాయకులు రాప్తాడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల వృత్తిని ఏ ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఫోటోగ్రాఫర్ల సంఘాన్ని గుర్తిస్తూ వారికి ప్రభుత్వపరంగా ఐడి కార్డులు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు కమ్యూనిటీ భవనాలను మంజూరు చేయాలని కోరారు. ఫోటోగ్రాఫర్ల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నేతాజీ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే స్థలాలు కేటాయించిన కొల్లాపూర్ అచ్చంపేటలో ఫోటోగ్రాఫర్లకు భవన నిర్మాణాలకు ఆర్థిక సాయం అందించాలని, కొల్లాపూర్ నాగర్ కర్నూల్ లో స్థలం కేటాయించి భవనాల నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణనష్టం జరిగింది., పంట పోలాల్లో ఇసుక మేటలు వేసింది. ఇండ్లు దెబ్బతిన్నాయి. రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయి. కొన్నిచోట్ల బ్రిడ్జిలు సైతం కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నష్టాన్ని పరిశీలించి, బాధితులకు భరోసా కల్పించే పనిలో సీయం రేవంత్ రెడ్డి, మంత్రులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. ముంపు బాధితుల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులుఅహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, బాధితులకు రూ. 10 వేల తక్షణ సహాయం, దెబ్బతిన్న పంటలకు ప్రతి ఎకరానికి రూ.10 వేలు పరిహారం అందిస్తామని వెల్లడించారు. పంట నష్టంపై అధికారులు నివేదిక అందగానే పరిహారం అందజేస్తామని చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.6 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా అని, ఇది ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంతటి విపత్తుపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, ప్రదాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించి, సాయాన్ని ప్రకటించాలని కోరారు.

## కేసు లేదట.!

(మొదటి పేజీ తరువాయి)

ఇదే విషయమై కొత్తకోట ఎస్ఐ మంజునాథ్ రెడ్డిని వివరణ కోరగా సివిల్ సప్లయ్ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు పోలీస్ స్టేషన్లో ఇవ్వలేదని తామే సివిల్ సప్లయ్ అధికారులకు లారీల విషయంపై సమాచారం ఇచ్చామని తెలిపారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వరద నీటిలో మునిగిన వరి పంటలు

"సూర్య న్యూస్ కు స్పందన"



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నీటిలో మునిగిన వరి పంటల మేజర్ న్యూస్ కథనానికి మండల వ్యవసాయ అధికారి అరవింద్ స్పందించి బుధవారం సయ్యద్ మన్నన్ రైతు వరి పంటను పరిశీలించారు. అమరచింత పెద్ద చెరువు అలుగు పారిన నేపథ్యంలో వికలాంగుడైన రైతు సయ్యద్ మన్నన్ సంబంధించిన రెండు ఎకరాల వరి పంట పూర్తిగా మునిగి పోవడంతో క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారి అరవింద్ పరిశీలించి ప్రభుత్వపరంగా పంట నష్టపరిహారం చెల్లించేందుకు గాను ఆ రైతు పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అలాగే కొందరు రైతుల వరి పంట పొలాలు వరద నీటిలో మునిగిపోయిన వివరాలను కూడా సేకరిస్తామని అరవింద్ మేజర్ న్యూస్ కు తెలిపారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని అన్ని గ్రామాలలోని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతినిధులు గణేష్ మండప నిర్వాహకులు శాంతి కమిటీ సమావేశాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గణేష్ మండపాల కమిటీల సభ్యులు ప్రతి ఒక్కరు పర్మిషన్ తీసుకొని ఏర్పాటు చేసుకోవాలని యువకులు అందరూ సహకరించాలని వారితోపాటు స్థానిక నాయకులు యువతతో కొన్ని జాగ్రత్తలు చెప్పాలని అవసరమైన విషయాలను వెలికి తీయవద్దని 9 రోజులపాటు నిష్ఠతో గణేష్ పూజలతో పాల్గొని నిబంధనం రోజు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని లేనిచో అల్లాల్లో చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో 68వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం.



**అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 68వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూక్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా చూడాలని అన్నారు. క్రీడల్లో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అచ్చంపేట కు కీర్తి తీసుకురావాలని కోరారు.

## త్రిబుల్ ఐటీలో మెరిసిన పేదింటి విద్యా కుసుమం

**- తల్లిదండ్రులను ఘనంగా సన్మానించిన రైస్ మిల్స్ ఆపరేటర్స్**



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామానికి చెందిన నంబి అమృత సాయి త్రిబుల్ ఐటీకి ఎంపికైంది. పేదింటి విద్యార్థిని అయినా అమృత సాయి త్రిబుల్ ఐటీకి ఎంపిక కావడంతో జగత్‌పల్లి గ్రామంలో రైస్ మిల్స్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. తండ్రి నంబి శ్రీనివాసులు రైస్ మిల్లులో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు . తల్లి గృహిణి. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలనగర్ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లు తండ్రి నంబి శ్రీనివాసులు తెలిపారు. ఉన్నత లక్ష్యంతో చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గ్రామస్తులు అమృత సాయిని అభినందించారు. విద్యార్థినిని సన్మానించిన వారిలో భాస్కర్ యాదవ్, గట్టు నాయుడు, పరుశరాములు యాదవ్, కురుమూర్తి యాదవ్, నరసింహ యాదవ్ ఉన్నారు.

## బీటీ రోడ్డు నుండి మందిపాల్ వరకు రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి



**మాగనూరు మేజర్ న్యూస్ :** చాలా రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని అడవి సత్కారం గ్రామం నుండి కోల్పూర్ గ్రామానికి వెళ్లే రహదారి మార్గమధ్యంలో గుంతలు గుంతలుగా ఏర్పడ్డాయని. రహదారి మధ్యలో అనేక పెద్ద చీలికలు జరిగాయని.ఇదివరకే అనేక ప్రమాదాలు జరగడం జరిగింది. అయితే వర్షాకాలం రావడంతో ఇంకా ప్రమాదాలు రెట్టింపు అయ్యే అవకాశం ఉందని రోడ్డుని వెంటనే మరమ్మతులు చేసి ప్రమాదాలను అరికట్టాలని అడవి సత్యారం, కోల్పూర్, మందిపాల్, పుంజనూర్ గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు కోరుతున్నారు.

# ముగిసిన మద్దిలేశ్వరి ఉత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని పద్మశాలీ కులస్తులు మూడు రోజులుగా మద్దిలేశ్వరి దేవి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం మద్దిలేశ్వరి దేవి ముగింపు ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయ ఆవరణలో పద్మశాలి ఫంక్షన్ హాల్ నుంచి పల్లకి సేవ, సద్ది బోనంకుండతో ఊరేగింపు చేశారు. సద్ది బోనం కుండను మతక మల్లేష్ నెత్తిన పెట్టుకొని భక్తిశ్రద్ధలతో భక్తులందరూ ఖడ్గాలు పాడుతూ ప్రధాన రహదారి వెంబడి ఊరేగింపు చేశారు. మద్దిలేశ్వరి దేవి ఆలయం వరకు భక్తులందరూ ఊరేగింపులు పాల్గొని పూజలను నిర్వహించారు. పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహంకాల విష్ణు, మహంకాల ప్రభాకర్, కమిటీ సభ్యులు జానకి వెంకటేష్, కొంకతి బాలరాజు, చిన్ని నరసింహ, తిరుమల నరసింహ, తిరుమల సత్యనారాయణ, మహంకాల సత్యనారాయణ, రఘు, కుల పెద్దలు దేవరకొండ లక్ష్మన్న, మాగనూరు బాలచందర్, ఒగ్గు రామలింగం, నాగరాజు, పోబ్బత్తి వెంకటేష్, మహంకాళి ఎల్లప్ప, ఎంకంపల్లి రాజు, పారుపల్లి చింతన్న, చిలువరి రాములు, కొంగరి రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ యూనిట్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**- ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోండి**

**- మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించిన కలక్టర్ ఆదర్శ్ సురభి**







**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నర్సింగాయపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రూ. 23.75 కోట్ల నిధులతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను డిసెంబర్ మాసం చివరిలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఉదయం నర్సింగాయపల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆసుపత్రి ప్రాంగణాల్లో వర్షపు నీరు ఉండిపోవడంతో రోగులు ఇబ్బందులు గురికావడాన్ని దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, టి.ఎస్.యం.ఐ.డి.సి అధికారులతో కలిసి పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ని మూసివేసి షాపులు నిర్మించుకోవడాన్ని పరిశీలించిన కలెక్టర్ సరైన అనుమతులు లేకుండా నిర్మించిన షాపులను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. భవిష్యత్తులో ఆసుపత్రి పరిసరాల్లో నీరు చేరడం వంటి ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల్లో జె.సి.బి. తో శుభ్రం చేయించాలని సూచించారు. సెప్టెంబర్ 9వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్, ఒ.పి. రూమ్, హై మాస్క్ లైట్ ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని టి.జి.యం.ఐ.డి.సి. కార్యనిర్వహక ఇంజనీరు జైపాల్ రెడ్డిని ఆదేశించారు. అక్కడే నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక కాలపరిమితి ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ పూర్తి చేయాల్సిన పనిని నిర్దేశించుకోవాలని సూచించారు. అనంతరం టి. డయగ్నోస్టిక్ హబ్ ను సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఒక చోట సి.టి స్కాన్ మరో చోట ఉండటం సరికాదని దీనిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి మార్చేందుకు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో లేబర్ రూమ్, పిల్లల వార్డు సందర్శించి వైద్యులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.టి.జి.యం.ఐ.డి.సి. కార్యనిర్వహక ఇంజనీరు జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, వైద్యులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా చెరువులు గుర్తించి కబ్జాదారుల నుంచి రక్షించాలి -ఎ కాంత్ కుమార్

**- మాత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు**



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ ఎ కాంత్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రిజర్వాయర్లు 02, సుమారు చెరువులు,కుంటలు 642 ఉన్నాయని గ్రామస్థాయిలో వందల ఎకరాల సరిహద్దు శిఖములు చెరువులు, చెరువుల మీద నీటి నిలువ ప్రాంతం క్రింద భూమితో గొలుసుకట్టు అలుగుల భూమి కిలోమీటర్ల మేర ఉన్న చెరువులు నేడు లేవని కారణం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం లేదా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని అన్నారు, నాడు వందల ఎకరాల చెరువులు నేడు 10 ఎకరాలు కూడా లేవని చెరువులో కుంటలు కబ్జాకు గురవుతున్నాయని ఎస్సారెస్పి అధికారులు, తాసిల్దారు అధికారులు కలెక్టర్లకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చి, చెప్పులు అరిగేలా తిరిగినా పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లా లోని యావత్ చెరువులు కుంటలు శిఖాలు హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు లేనియెడల నీటి కొరత ఏర్పడే పరిస్థితి ఉంటుందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నిన్న చెప్పిన విధంగా జిల్లాలోని చెరువుల కబ్జాదారుల పైన కఠిన చర్యలు తీసుకొని చెరువులను కుంటలను కాపాడాలని ప్రతి మండలానికి నలుగురిని సర్వేర్లను ఏర్పాటు చేసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేసి చెరువులను కాపాడాలని నారాయణపేట జిల్లా డి.ఎఫ్.సి.ఎస్ కమిటీ కోరారు.

# గురుకులాల సిబ్బందిని రోడ్డున పడేయడం దుర్మార్గమైన చర్య

**- బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్**



**మాగనూర్ మేజర్ న్యూస్ :** సుదీర్ఘకాలంగా రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని దాదాపు 6000 మందిని తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ ఆరోపించారు. అరకొర వేతనాలతో గురుకులాల్లో పనిచేస్తూ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బందిని ఏకపక్షంగా విధుల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దాదాపు 6000 మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని పాత వారిని తొలగించడంతోపాటు కొత్తగా సిబ్బందిని నియమించుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కొత్తవారి నియామకాల్లో ఆర్ సి ఓ లు చేతివాటం ప్రదర్శిస్తూ నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారని. ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని పున: సమీక్షించి తొలగించిన 6000మందిని యధా స్థానంలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వారి తరపున పోరాడుతామని అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆశ వర్కర్ లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి**



మక్తల్ మేజర్ న్యూస్ : ఆశ వర్కర్ లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ... మక్తల్ మండలం కర్ని పీఏసీ పరిధిలోని జక్లేర్ గ్రామ ఆశ వర్కర్ ఆగస్టు 21 న పని ఒత్తిడి కారణంగా అర్ధరాత్రి వరకు రికార్డులు రాస్తూ సోమసిల్లి పడిపోగా ఆమెను మహబూబ్‌నగర్ యస్.వి.యస్ ఆసుపత్రిలో చూపించగా హైదరాబాద్ కు తీసుకెళ్ళమని తెలిపారు. హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందగా సుమారు 8 లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు తెలిపారు. రెండు రోజులు గాంధీ ఆసుపత్రిలో వైద్య సహాయం పొందిన ఆరోగ్యం క్షీణించి లక్ష్మి మృతి చెందడం జరిగింది.లక్ష్మి కుటుంబంలో భర్త నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. నిరుపేద అయిన లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రిలో అయినా ఖర్చులన్నిటినీ ప్రభుత్వం భరించి కుటుంబంలో ఒకరికి ఆశ వర్కర్ అవకాశం కల్పించాలని కోరారు. ఆశా వర్కర్లు విధుల్లో చనిపోతే 50 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశామని సిఐటియు జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు, సామాజిక కార్యకర్తల లక్ష్మణ్, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు గోవిందమ్మ, ఇందిరా, అనిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
5 సెప్టెంబరు 2024

## సాయి నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాలనీలో ముళ్ల పొదలు, చెట్లు అపారంగా పెరిగి నీటి నిల్వ ఉన్నందువలన మురుగునీరు వల్ల దోమల బెడద ఎక్కువ ఉందని కాలనీవాసులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురాగా బుధవారం స్పందించిన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు తమ బృందంతో కాలనీలో పర్యటించి కాలనీ ప్రజల సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### పిఎచ్ సి డాక్టర్ రాజశేఖర్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో రోగాలు ప్రబలకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిఎచ్ సి డాక్టర్ రాజశేఖర్ ప్రజలకు సూచించారు. ఫీవర్ సర్వేలో భాగంగా మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరన్ని నిర్వహించడం జరిగింది. జ్వర పిడితులను గుర్తించి వారి రక్త నమూనాలను తీసుకొని పరీక్షించడం జరిగింది. పలువురికి మలేరియా. టైఫాయిడ్. డెంగ్యూ జ్వరాలు ఉండడాన్ని గుర్తించి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎంఏల్ఎచ్ పి డాక్టర్ కర్ణశ్రీ. సూపర్వైజర్ విజయకుమారి. ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్. ఏఎన్ఎం భారతి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎమ్ శాఖ కార్యదర్శుల ఎన్నిక



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** మండలంలోని గోపాల్ దిన్నె గ్రామంలో బుధవారం అపార్టీ మహా సభలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆ గ్రామ శాఖకు కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మొదటి శాఖ కార్యదర్శిగా నిరంజన్. రెండవ శాఖ కార్యదర్శిగా భాస్కర్ ను ఎన్నుకున్నారు. రాబోవు రోజుల్లో గ్రామ సమస్యల పరిష్కారం కోసం గ్రమస్థులతో కలిసి పనిచేయనున్నట్లు నూతన కార్యదర్శులు తెలిపారు.

## పుల్గర్ జర్ల గ్రామ మాలాగేరి వాసుల గోడు బాధాకరం.... చెరువును తలపిస్తున్న నివాసగృహాల పరిసరాలు..... ఐదు రోజులుగా వర్షపు నీటిలోనే.......



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** అకాలవర్షం పుల్గర్ జర్ల గ్రామ మాలాగేరి వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఐదు రోజులుగా ఏడతేరాపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇండ్ల ముందు పరిసరాల్లో వర్షపునీరు చేరి కుంటలను తలపిస్తున్న దుస్థితి శాపంగా మారిందని కాలనీ వాసులు వాపోయారు. నూతనంగా చెపట్టిన సిసి రోడ్డు ఎత్తుగా ఉండడంతో నివాసగృహాలు రోడ్డుకంటే ఎత్తు తక్కువగా ఉండడం వల్లే ఈ దుస్థితి దాపూరించిదని వృద్ధులు సీతమ్మ. మద్దిలేటి వాపోయారు. నూతన రోడ్డు నిర్మాణ సమయంలో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపట్టకపోవడం ప్రధానంగా ఈ దుస్థితికి కారణం అన్నారు. కొద్దిపాటి వర్షానికి కూడా నీరు నిల్వ ఉండడం వల్ల నిత్యం ఇబ్బందులు తప్పేలా లేవని మా నిరుపేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని శాశ్వత చర్యలు చేపట్టి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

## అధిక ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఒకే రకమైన పంట సాగు చెయ్యకుండా రైతులు అధిక ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గన్యాగుల గ్రామంలో ఎద్దుల నరసింహారెడ్డి రైతు తన 18 ఎకరాల పొలంలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ సాగును కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.ఆయిల్ ఫామ్ సాగు వివరాలు, లాభాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. పంట కాపునకు వచ్చిన తరువాత ఏడాదిలో ఎకరానికి లక్ష వరకు లాభం రానుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టిసారించేలా చూడాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగన్, నాగర్ కర్నూల్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, కొల్లాపూర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి లక్ష్మణ్, నాగర్ కర్నూల్ ఎంపీడీవో కోటేశ్వర్, రైతులు తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్క చిన్నారికి వ్యాక్సిన్ అందించాలి

### - జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందేలా చూడాలని జిల్లా ఇమ్ము నైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగర్ కర్నూల్ ఏ. సబ్ సెంటర్, ఉయ్యాలవాడ సబ్ సెంటర్లలో నిర్వహిస్తున్న వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు తమ పరిధిలోనీ వ్యాక్సిన్ డ్యూ లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని వాక్సిన్ సెంటర్ కు తీసుకొచ్చి వాక్సిన్ వేయించాలని సూచించారు. వాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూ విన్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమ ఏరియాలో ప్రతి రోజూ కనీసం యాభై ఇండ్లల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని, రోజువారీగా తమ ప్రాంతాలలో నమోదు అవుతున్న జ్వర పిడుతుల వివరాలను అందచేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ మీ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా అధికారి ఫసియోద్దీన్, ఏ.ఎన్.ఎమ్.లు జి .జే. కవిత, జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుడైస్ ప్లస్ మీద ప్రధానోపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం

### - మండల విద్యాధికారి చంద్రుడు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** యుడైస్ ప్లస్ లో డాటా క్యాప్చర్ ఫార్మాట్ 2024-24 లో పాఠశాలకు సంబంధించిన పూర్తి సమగ్ర సమాచారాన్ని అంతర్జాలంలో నమోదు చేయాలని మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు.బుధవారం మధ్యాహ్నం తెల్కపల్లి మండల విద్యా వనరుల కేంద్రం నందు నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 19న నిర్వహించే 3వ, 6వ, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ రావు యూ డైస్ ప్లస్ లో డిసిఎఫ్ కు సంబంధించిన అన్ని విషయాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులందరూ తొలిమెట్టు మరియు ఎల్ఐపి కార్యక్రమాలను పకడ్బందిగా అమలు చేస్తూ విద్యార్థులలో కనీస విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా బోధించాలని సూచించారు. అలాగే తెలంగాణ విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నైజేషన్ యాప్ నందు ప్రతిరోజు ఉదయం విద్యార్థుల యొక్క హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు, మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సుఖజీవన్ రెడ్డి, చల్మా రెడ్డి, శ్రీనివాసులు, నరహరి మరియు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు మరియు గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### - మాతృభూమి అధ్యక్షులు రమాకాంత్

### - వెదురు హస్తకళ శిక్షణ కేంద్రంలో ఆకట్టుకునే రీతిలో అద్భుతమైన ఆకృతులు






**లింగాల ,మేజర్ న్యూస్:** హస్తకళ నైపుణ్యంతో వెదురు ద్వారా సరికొత్త డిజైన్లను తయారుచేసి పర్యావరణ పరిరక్షణ,ఆర్థిక అభివృద్ధి సాధించాలని మాతృభూమి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధ్యక్షులు రమాకాంత్ అన్నారు. గత పది రోజులుగా విజయవంతంగా కొనసాగు తున్న వెదురు హస్త కళల శిక్షణా కేంద్రంలో శిక్షణార్థులు చేసినటువంటి అద్భుతమైన డిజైనింగ్ ఆకృతులను మంగళవారం ప్రదర్శించగా సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తకళల శాఖ ద్వారా తెలంగాణలో ఒకే ఒక శిక్షణ కేంద్రం మంజూరు కాగా అది లింగాలకు కావడం చాలా గొప్ప విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో నాగర్ కర్నూల్ జిల్లా లింగాల కేంద్రంగా వెదురు డిజైనింగ్ పనిముట్ల తయారీ కేంద్రంగా ఏర్పడుతుందని అన్నారు. భారతదేశంలో త్రిపుర, అస్సాం, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ మరియు ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే వెదురు ద్వారా కొత్త కొత్త వస్తువులు తయారుచేసి ప్రపంచం మొత్తం ఎగుమతి చేస్తున్నారని అలాంటి అవకాశం మన నాగర్కర్నూల్ జిల్లాకు కూడా రాబోయే రోజుల్లో దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం హస్తకళల శాఖ ద్వారా నెల రోజులపాటు జరిగే ఈ శిక్షణ శిబిరాన్ని మాతృభూమి స్వచ్ఛంద సంస్థ సహకారంతో 30 మంది శిక్షణార్థులు పనిముట్ల తయారీలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. తమిళనాడు నుండి వచ్చినటువంటి వెదురు డిజైనర్ మోహన్ కన్నా మాట్లాడుతూ వెదురు చెట్టు కాదని, ఇది గడ్డి జాతికి చెందినటువంటిదని దీని ద్వారా మానవాళికి అనేక రకాలుగా ఉపయోగకారిగా పనిముట్ల కోసం, ఔషధాల కోసం, ఇంటి నిర్మాణాల కోసం, గృహోపకరణాల కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. నెల రోజులలో వెదురు తో ఊయల, టీ కప్పులు, పెన్ను స్టాండ్స్, సెల్ ఫోన్ స్టాండ్స్ , కీబోర్డ్స్ , ఎద్దుల బండ్లు, పూల బొకేలు, ట్రేలు, బుల్లెట్ బండి నేర్పిస్తున్నామని వీటికి మార్కెట్లో బాగా డిమాండ్ ఉందని దీనిని ఇష్టపడి నేర్చుకోవాలని, నిరంతర శిక్షణ ద్వారా అందరూ అభివృద్ధి చెందాలని శిక్షణ కేంద్రం ట్రైనర్ కృష్ణయ్య కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లింగాల కు మొదటి విడతగా 30 మందికి అవకాశం కల్పించగా ఇందులో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని శిక్షణ పొందడం మహిళా సాధికారకతకు నిదర్శనమని వెదురు ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక స్వావలంబన కోసం ఉపయో గపడడం చాలా గొప్ప విషయమని మాతృభూమి ఫౌండర్ మంజుల తెలిపారు. శిక్షకులకు ట్రైనింగ్ మెటీరియల్ ను ఆదిశేషు, ప్యారం హుస్సేన్ అందజేయడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పెట్టి పూజించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పెట్టి పూజించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. బుధవారం కాలుష్య నియంత్రణ మండలి సహాయ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా. విద్యులత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద గణపతి విగ్రహాలు నిమజ్జనం చేశాక నీటిలో త్వరగా కరగకపోవడమే కాకుండా నీటి కాలుష్యాన్ని చేస్తుందన్నారు. ఇది పర్యావరణానికి హాని కలిగిస్తుందని అందువల్ల మట్టి గణపతి విగ్రహాలను పెట్టడం సమాజ హితం అవుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో మట్టి గణపతి విగ్రహాలు పెట్టీ పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా వనపర్తి జిల్లాలో 8 అంగుళాల వినాయక మట్టి విగ్రహాలు ఉచితంగా పంచనున్నట్లు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా. విద్యులత తెలిపారు.

## బి.సి. బాలుర వసతి గృహాన్ని మరో భవనంలో మార్చాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహాన్ని మరో భవనంలో మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బి.సి.సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. బుధవారం నాగవరంలోని ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహాన్ని కలక్టర్ సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు భవనం కారడం విద్యార్థులు ఇబ్బందులు పడినందున కలక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వర్షపు నీరు కురవకుండా తాత్కాలికంగా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. త్వరలో భవనం మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని బి.సి. సంక్షేమ శాఖ అధికారిసి ఆదేశించారు. బి సి సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి కలక్టర్ వెంట ఉన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్.హెచ్.ఓ గా ఎస్ఐ సి. రాముడు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్.హెచ్.ఓ గా ఎస్సై సి. రాముడు బుధవారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇతను ఇంతకుముందు వనపర్తి జిల్లా ఇంటలిజెన్స్ ఎస్సైగా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది. గతంలో ఇక్కడ ఉన్న ఎస్సై కృష్ణ దేవ్ లాంగ్ లీవ్ లో వెళ్లడం జరిగింది. నూతన ఎస్సై రాముడు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.

## మహిళలకు రక్షణగా షి టీమ్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం వెజిటేబుల్ మార్కెట్లో షి టీమ్ పోలీసులు కూరగాయలు అమ్మే మహిళలకు, అలాగే కూరగాయలు కొనడానికి వచ్చే ప్రజలకు షీ టీం నిర్వహించే విధులపై, సైబర్ నేరాలు, కూరగాయల మార్కెట్లో జరిగే నేరాలు, గురించి మరియు మహిళలపై జరిగే నేరాలు, అమ్మాయిలను వేధింపులకు గురైనట్లయితే వెంటనే నారాయణపేట జిల్లా షి టీమ్ పోలీసుల సెల్ : 8712670398 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు నూతన ట్రైనీ అధికారి ప్రసాద్ రెడ్డి



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్కు నూతన ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి గా కె.ఎ.వి.ఎస్. ప్రసాద్ రెడ్డి రావడం జరిగింది. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు ట్రైని ఐఎఫ్ఎస్ అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి...

### - సిపిఎమ్ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి





**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని సిపిఎమ్ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కల్వరాల గ్రామ సమీపంలో తెగిన బీమా పంటకాల్వను మండల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. కాల్వ తెగి 5రోజులు గడుస్తున్నా మరమత్తు చర్యలు చేపట్టక పోవడం బాధాకరమన్నారు. అకాల వర్షం. బీమాకాల్వ తెగి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు ఇరవై ఐదు వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వర్ష భీబత్సనికి చేనిపోయిన కుటుంబాలకు ఇరవై ఐదు లక్షల ఎక్సగ్రెషియాతో పాటు పక్క ఇంటిని నిర్మించాలని అయన డిమాండ్ చేశారు.కాల్వతెగిన దుస్థితి పట్ల అధికారుల వైఖరి సరైంది కాదని తక్షణమే తెగిన బీమాకాల్వకు మరమ్మత్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా మంత్రి జూపల్లి కృష్ణారావు తగు చర్యలు చెపట్టాలని అయన కోరారు. అనంతరం రైతు సమస్యలపై రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం దగ్గర నిరసన చేపట్టి నాయబ్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సిఎచ్ వెంకటయ్య, అశన్న, వెంకటేశ్వర్లుగౌడ్, నరసింహ, నక్కఆంజనేయులు, కృష్ణయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో నిండిన 22 చెరువులు, కుంటలు

### - చిన్న నీటిపారుదల శాఖ సహాయక ఇంజనీర్ ఆంజనేయులు.





**అమరచింత, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు అమరచింత మండల పరిధిలోని 22 చెరువులు, కుంటలు పూర్తిగా వరద నీటితో నిండుకొని అలుగు పారుతున్నావని చిన్న నీతిపారుదల శాఖ సహాయక ఇంజనీర్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో విలేకరులతో ఆంజనేయులు మాట్లాడుతూ అమరచింత మండల పరిధిలో 34 చెరువులు, కుంటలు ఉన్నావని తెలిపారు. గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు సమృద్ధిగా వరద నీటితో నిండుకొని ఉన్నావని తెలిపారు. అమరచింత మండల కేంద్రంలోని పెద్ద చెరువు, చింతలకుంట లు పూర్తిగా నిండుకొని అలుగు పారుతున్నావని తెలిపారు. అలాగే మండల పరిధిలోని మిట్టనంది మల్ల లో సరోనికుంట, ఊర చెరువు, మస్తిపూరులో ఎల్కోటికుంట, కోమటికుంట, రామ్ రెడ్డి కుంట, ధర్మపూరులో ఊర చెరువు, గై రెడ్డి కుంట, చిప్ప కుంట, ఈ పోనికుంట, బాపన్ కుంట, చంద్రఘడ్లో ఊరకుంట, కిష్టం పల్లిలో రామిరెడ్డి కుంట, నందిమల్లలో పెద్ద చెరువు, ఈదులకుంట, లింగ డోని కుంట, కొంకనివాని పల్లెలో తాళ్లకుంట, జోకుంట, గది అనుకుంటలు పూర్తిస్థాయిలో వరద నీటితో నిండుకొని అలుగు పారుతున్నావని ఏఈ ఆంజనేయులు తెలిపారు. ఇంకా 12 చెరువులు కుంటలు పూర్తిస్థాయిలో నిండుకోలేదని ఆయన తెలిపారు. ఈ వర్షా కాలపు పంటలకు సమృద్ధిగా చెరువులలో, కుంటలలో వరద నీరు నిండుకొని ఉందని తెలిపారు.

## మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని 4,5 వార్డులలో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ అమరచింత పట్టణంలోని 4, 5 వార్డులలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు, పాలకవర్గానికి విన్నవించిన లాభం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. తక్షణమే ఆ వార్డులలో మహిళలకు సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలని, మురుగు కాలువలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. 1984 లో ఐదవ వార్డులో ఇందిరమ్మ ఇండ్లను ఆనాటి ప్రభుత్వం నిర్మించింది. ఇప్పుడు ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నావని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆ కాలనీలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆ కాలనీలలో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాన్ని ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, నాయకులు శ్యాంసుందర్, రవీందర్, కుతుబ్, ఇబ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోయ బాలయ్య సతీమణి తెల్లవారుజామున మృతి చెందింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోదరుడు పెద్దమందడి మండల కాంగ్రెస్ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి కి సమాచారం తెలుపగా వారు వెంటనే స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5వేలు దహన సంస్కారాల నిమిత్తం కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్ , మాజీ ఎంపీటీసీ బుచ్చన్న, మాజీ స్కూల్ చైర్మన్ టైలర్ రవి, టీఎంఆర్ నాయకులు ఎస్ రాఘవేందర్ ,బోయ స్వామి, నీలం రవి, రాజశేఖర్, హనుమంతు, సాయిబాబా, దుబ్బ కృష్ణయ్య లు ఉన్నారు. ఆర్థిక సహాయం అందుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## "సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి"

### బ్యాంకు ఖాతాదారులకు అవగాహన - ఎస్సై. బి. సురేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** సమాజంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అమాయకులను మోసం చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఎస్సై.బి. సురేష్ సూచించారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఆవరణలో బ్యాంకు ఖాతాదారులకు ఎస్సై బి సురేష్, బ్యాంక్ మేనేజర్ శివ శంకర్ లు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ బ్యాంకులలో డబ్బులను జమ చేస్తున్న ఖాతాదారులందరూ తమ తమ ఖాతాల ఓటీపులను గాని, ఆధార్ కార్డుల నెంబర్లను గాని గుర్తుతెలియని వ్యక్తులకు ఇవ్వరాదని అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు లోన్ యాపుల ద్వారా రుణాలను ఇస్తామని నమ్మబలుకుతూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని వారిపై ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి ఎలాంటి ఓటీపులను, ఆధార్ కార్డుల నెంబర్లను చెప్పరాదని ఖాతాదారులకు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోను యాప్ ల ద్వారా వచ్చే ఫోన్లో సమాచారాన్ని ఇవ్వరాదని ఖాతాదారులకు సురేష్ తెలియజేశారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఖాతాలను హ్యాకింగ్ చేసేందుకు ప్రయత్నం చేసినట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వలి, కానిస్టేబుల్ పర్వతాలు, సహదేవుడు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి - డి.ఎస్.పి వెంకటేశ్వర్లు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ పార్టీలు, కులమత సంఘాలతో శాంతియుత సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు, రోడ్లపై గణేష్ మండపాలు ఏర్పాటు చేయొద్దని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు, గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు రాత్రి సమయంలో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, మండప నిర్వహకులు తమయొక్క మండపాలను పోర్టల్ సహాయంతో నమోదు చేసుకోవాలని సూచించారు, గణేష్ నిమగ్నంలో పోలీసులకు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సీఐ నాగార్జున, వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, ఉరుకొండ ఎస్సై వీరబాబు,వంగూరు ఎస్సై మహేందర్, చారకొండ ఎస్సై వెంకట్ రెడ్డి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ శ్రీను నాయక్, మున్సిపాలిటీ ఏఈ, వివిధ పార్టీ ల మతాల నాయకులు, గణేష్ మండప నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
5 సెప్టెంబరు 2024

## పీ యూ పరిధిలో జరిగే డిగ్రీ, పీజీ పరీక్షలు వాయిదా

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** భారీ వర్షాల కారణంగా ఈ రోజు నిర్వహించాల్సిన పాలమూరు యూనివర్సిటీ పరిధిలో జరిగే థియరీ ,ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా రాజకుమార్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. మిగతా షెడ్యూల్ లో మార్పు ఉండదని, వాయిదా పడ్డ పరీక్ష తేదీని ఎప్పుడు నిర్వహించేది వెబ్సైటు లో పొందుపరుస్తామని తెలిపారు.

## ఎస్సై వెంకటేట్ రెడ్డికి సన్మానం

### కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అని శెట్టి నాగేంద్ర



**చారకొండ: మేజర్ న్యూస్ :** చారకొండ మండల నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వెంకట్ రెడ్డిని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అని శెట్టి నాగేంద్ర , శాంతి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోవురి శ్యామ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 6వ వార్డుకు చెందిన మహమ్మద్ హుస్సేన్ (65) మంగళవారం రాత్రి అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల చంద్రమౌళి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో , వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపించారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు మృతుని కుమారుడు షేక్ హుస్సేన్ కు ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## న్యాయవాదుల అధ్యక్షునికి సన్మానం



**అలంపూర్ మెజర్ న్యూస్:** న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మలిపెద్ది సురేష్ కుమార్ ను అలంపూర్ వాసవి నిత్యాన్న ఉపాధ్యాయుడు కె సత్యనారాయణ, శాంతినగర్ కు చెందిన గోసంరక్షణ సమితి అధ్యక్షుడు ఇట్యాని శ్రీనివాసులు బుధవారం సాయంత్రం అలంపుర్ కోర్టులోని న్యాయవాదుల కార్యాలయంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజ సేవకు సురేష్ కుమార్ తగిన వ్యక్తి అని, భవిష్తులో సురేష్ కుమార్ ఎన్నో ఉన్నత పదువులు అధిరోహించాలని అన్నారు.

## ఘనంగా జాతీయ పోషణ మాసం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్లో జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం గర్భవతులు ,బాలింతలు, పిల్లల తల్లులు, ఏఎన్ఎం ఏఎల్ఎమ్స్ కమిటీ సభ్యులు అందరూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ జ్యోతి మాట్లాడుతూ బాలామృతం, శ్యామ్ మామ్ పిల్లల గురించి, పోషక విలువలు ఉండే పదార్థాలపై అవగాహన కల్పించారు.

## తెలంగాణ విద్య శాఖకు మంత్రిని నియమించాలి

### తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన ఎలా చేయాలో అర్థం కావడం లేదని తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం ఘాటుగా విమర్శించారు. పాలన వ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతుందన్నారు మొన్నటి వరకు గురుకులల్లో విద్యార్థుల కు కుళ్లిపోయిన అన్నం గుడ్లు పెట్టారు రాత్రికి రాత్రి 600 మంది గురుకుల టీచర్లను తొలగించడం చాలా దారుణమని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకులాలలో సరైన సిబ్బందిని నియమించి తొలగించిన 600 మందిని వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్న ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. గెలిచిన ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా విద్యాశాఖకు మంత్రిగా అయ్యే అర్హత లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు తక్షణమే విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యాశాఖలోని సమస్యలను పరిష్కరించాలని రామలింగం డిమాండ్ చేశారు.

## మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలి..!

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి భక్తిని చాటుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. వినాయక చవితి పండగ పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి సంవత్సరం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతి జిల్లాకు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాకూ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు కలుషితం అవుతాయని, అలా కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి చెరువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, తెలంగాణ కాలుష్యం నియంత్రణ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి భవనం లో సర్వ సభ సమావేశం – ఏపీఎం నిరంజన్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని బుధవారము మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో 32 గ్రామ అన్ సంఘాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులకు సమావేశం ఉన్నది 22 గ్రామ సంఘాలు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో మార్పిడి జరిగింది మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా అర్చన జమిస్తాపూర్ . కార్యదర్శిగా దాసుపల్లి రేణుక కోశాధికారిగా ఆలేరు. అమృత ఉపాధ్యక్షురాలుగా గోలగుండం బాలచమ్మ సహాయ కార్యదర్శిగా గట్టునులేకుదురు గాయత్రి గా ఎంపిక చేసుకోవడం జరిగింది రాబోవు భవిష్యత్తులో మండల సమాఖ్య ఏ గ్రేడ్ లో ఇట్లాగే కొనసాగేటట్లు చేస్తామని అర్చన తెలిపారు మహిళా శక్తి పథకంలో వివిధ రంగాలకు సంబంధించిన పలు పథకాలను ఏపీఎం నిరంజన్ వివరించడం జరిగింది మహిళా శక్తిలో భాగంగా .1). డైరీ .2).బ్యాక్ అండ్ పౌల్ట్రీ. రాజశ్రీ కోళ్ల పెంపకం 3). మదర్ యూనిట్. చిన్న కోడి పిల్లలను తయారు చేయుట మీసేవ4). మీసేవ.5)). క్యాంటీన్. 6).స్టిచ్చింగ్ సెంటర్ 7)న్యూ ఎంటర్ప్రైజెస్ 8)సోలార్ యూనిట్ 9).ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ 10) కస్టమర్ హై రింగ్స్ సెంటర్ (ట్రాక్టరు) 11).ఈవెంట్ మేనేజ్మెంట్ .12). మిల్క్ పార్లర్ .13) ప్లాస్టిక్ వేస్టేజీకి సంబంధించిన. యూనిట్. .14) మొబైల్ ఫిష్ రిటైల్ షాప్ వంటివి ఈ మహిళా శక్తి పథకంలో 14 ఉన్నవి ఈ 14న గ్రౌండ్ చేయాలి ఇందులో మదర్ యూనిట్ వట్టిపెల్లి గ్రామ సంఘంలో లలిత ఎంపిక చేయడం జరిగింది. మరియు బ్యాక్ అండ్ పౌల్ట్రీ కోళ్ల పెంపకం రాజశ్రీ జాతికి సంబంధించిన వి తీసుకుని 80 మంది మహిళా సభ్యులు గుర్తించడం జరిగింది. న్యూ ఎంటర్ప్రైజెస్లో 234 మందిని వివిధ జీవనోపాదుల కొరకు తీసుకొని బ్యాంకులు కేజీ శ్రీనిధి సిఐఎఫ్ వంటి స్కీమ్ లో రుణాలు తీసుకొని గ్రౌండింగ్ చేయుటకు ముందుకు వస్తున్నారు ట్రాక్టర్ సహాయంతో పేద మహిళలకు అతి తక్కువ ధరకు వ్యవసాయ పనులు చేసుకొనుటకు అనుకూలంగా అందరూ ఉపయోగించుకోగలరు ట్యాంక్ లింకేజీ మన మండల టార్గెట్ 603 సంఘాలకు 2223 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. 56 స్వయం సహాయక సంఘాలకు నాలుగు కోట్ల 97 లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఏపీజీవీబీ తెలకపల్లి లో 8 గ్రూపులకు 98 లక్షల రూపాయలు ఈరోజు గ్రౌండ్ చేయడం జరిగింది. వివో వి తెలకపల్లి మరియు పెద్దూరు బ్రాంచ్ ఐదు గ్రూపులకు 35 లక్షలు రుణాలు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ నిరంజన్ సీసీలు సుజాత నిరంజన్ గ్రామ సంఘం అధ్యక్షురాలు కార్యదర్శులు సుగుణమ్మ రామచంద్రమ్మ రమాదేవి అలివేల శశికళ. సఖి. రాములమ్మ రేణమ్మ ఈశ్వరమ్మ మల్లమ్మ అకౌంటెంట్ శ్వేత పాల్గొన్నారు.

## న్యాయ శాఖ నుండి విద్య శాఖకు వెళ్లిన ఉద్యోగులకు సన్మానం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్గా పని చేస్తున్న ఐజ పట్టణానికి చెందిన నరసింహ పఠాన్ చెర్వు లోని సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల సివిక్స్ అధ్యాపకులుగా నియామకం కావడం జరిగింది , మరొక ఉద్యోగి గద్వాల్ పట్టణానికి చెందిన ఫిరోజ్ అలంపూర్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్గా పనిచేతున్నాడు అతనికి బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ లోని కళాశాల అధ్యాపకుడిగా నియామకం కావడం తో బుధవారం వారిద్దరికీ అలంపూర్ కోర్టులో ఘనంగా వీడ్కోలు పలికారు . ఈ కార్యక్రమంలో అలంపూర్ న్యాయమూర్తికమలాపురం కవిత , న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యకులు మలిపెద్ది సురేష్ కుమార్ , న్యాయవాదులు నాగరాజు , గవ్వల శ్రీనివాసులు , కోర్ట్ సిబ్బంది పాలొగొన్నారు , ఈ సందర్భంగ న్యాయ మూర్తి కవిత మాట్లాడుతూ విద్యాశాఖలో పని చేయడం అంటే ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్ తీర్తి దిద్దే అవకాశం అని అన్నారు . విద్య శాఖలో అంకితంగా పని చేసి మంచి పేరు తెచుకోవాలని కోరారు. న్యాయశాఖలో ఈ ఏడాది జనవరిలో న్యాయశాఖలో నియామకం కావడం జరిగింది . గతంలో జరిగిన నియామకాలలో వీరికి విద్యాశాఖలో నియామకం రావడం తో న్యాయశాఖ ఉద్యోగానికి వదిలి విద్య శాఖకు వెళ్లడం తో వారికీ వీడ్కోలు ఏర్పాటు చేయడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ తెలిపారు.

## జిల్లా విద్య సమగ్ర సమాచారంపై అవగాహన



### - పాఠశాలలో విద్యార్థుల సంఖ్య వంద శాతం ఉండాలి

### - కాంప్లెక్స్ ఎచ్ఎం భగవాన్ రెడ్డి

**చారకొండ:మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రిపల్లిలోని ఎమ్మార్సీ భవణంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పీఎస్, యూపీఎస్, కేజీబీవి, జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు జిల్లా విద్య సమగ్ర సమాచారం (యూడైస్ ప్లస్) పై కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసమావేశానికి కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డి, మండల నోడల్ అధికారి ఝాన్సీరాణిలు హజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌళిక సదుపాయాలు, ఎఫ్ఎల్ఎన్ విద్యార్థుల ప్రాథమిక సమరాతలపై హెచ్ఎంలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు .పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నూరుశాతం ఉండుటట్లు ఎఫ్ఎల్ఎన్పై బేస్లైన్ పరీక్ష సకాలంలో నిర్వహించి విద్యార్థుల సమర్థతను అంచనా వేసి తగిన విద్యాబోధన జరపాలని చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు మెరుగ్గా ఉండాలని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. వర్షకాలం కావడంతో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు జాగ్రత్తలు వహించాలని అన్నారు. పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విదంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీ జమ్మికింది యాదయ్యగౌడ్, కంప్యూటర్ ఆపరేటర్లు ఆంజనేయులు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ గండికి పరిష్కరమే లేదా





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని ఉందేకోడ్ గ్రామ శివారులో వెళుతున్న సంగంబండ కాలువ గతరోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గండి పడింది.గత సంవత్సరంలో ఇలానే గండి పడితే మరమ్మతులు చేపట్టారు.అయిన కూడా తెగిపోంది.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా సొంత ఖర్చులతో వేసిన అయినప్పటికి కాలువ నిలువ లేదు.స్థానిక రైతులు చందా రూపంలో కూడబెట్టి రిపేర్ చేసిన మళ్ళీ అదే స్థానంలో తెగిపోయింది.కాలువ నీరు పారించు కునే రైతులకు నాట్లకు నీరు పారేందుకు ఇబ్బందిగా మారిందంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు పోయే దారి కూడా ఇబ్బందిగా మారిందంటున్నారు.కాలువ గండి పడి నాటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి చూడడానికి రాలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ గండికి ఎప్పుడికి పరిష్కారం దొరుకుతుందో అంటూ ఎదురు చూస్తున్నరు. ఇప్పటినా ఎమ్మెల్యే. అధికారులు పరిశీలించి పూర్తిగా శాస్విత పరిష్కరం చూపాలని రైతులు కోరుతున్నారు. రైతు ఆవేదన నాకు ఉన్న 6 ఎకరాల పొలంలో వరి నాటడం జరిగింది.బోరు ఉన్న కాలువ మీద ఆధారపడి వేశాను.గండి పడంతో వరి ఎండిపోయే పరిస్థితి ఏర్పడింతుంది.. రైతు మంగళి వెంకటయ్య.ఉందేకోడ్.

## పీఎస్ఓ లు ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలి..!!
### -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ లు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం ఉదయం పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ లకు అదనపు ఎస్పి ఎండి. రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం 2వ బ్యాచ్ ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సందర్భంగా వారితో మాట్లాడారు. విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పిఎస్ఓలు ప్రజా ప్రతినిధుల రక్షణార్థం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తన పరిసరాలపై అవగాహన కలిగి ఉండి అనుమానాస్పద వ్యక్తుల లేదా కార్యకలాపాల నిఘా ఉంచాలని విధి నిర్వహణలో నీట్ టర్నోట్ కలిగి ఉండి, మర్యాదగా సౌమ్యంగా ఉండాలని సూచించారు. ఆయుధాలు ఉపయోగించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వాటి వినియోగం పై పట్టు కలిగి ఉండాలని సూచించారు. విధుల్లో ఉన్నప్పుడు విఐపిని వదిలి ఉండరాదు అని సెల్ ఫోన్ మాట్లాడుతూ ఉండరాదు సూచించారు. పిఎస్ఓ లకు నెలకు ఒకసారి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించాలని, అధునాతన ఆయుధాలపై నిరంతరం శిక్షణ ఇవ్వాలని మరియు ఫిజికల్ ఫిట్నెస్ ట్రైనింగ్ ఇవ్వాలని, ప్రతి ఒక్కరు ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని ఎస్పి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, పిఎస్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్ చెరువుల్లో చేపల పెంపకానికి వేలంపాట
### రూ. 19.15 లక్షలకు దక్కించుకున్న తిరుపతి నర్సిములు



**మఖ్తల్ మేజర్ న్యూస్ :** మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్ , ఇతర డైరక్టర్ల సహకారంతో పట్టణంలోని రెండు చెరువులు పెద్ద చెరువు, తిరుమలయ్య చెరువు లలో రెండు సంవత్సరాలకుగానూ చేపల పెంపకానికి సంబంధించిన వేలం పాటను బుధవారం ఉదయం మఖ్తల్ మత్స్య పారిశ్రామిక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేలంపాటలో అయిదుగురు పోటీ పడగా... చివరకు తిరుపతి నర్సిములు రెండేళ్ల కాలానికిగానూ ...రెండు చెరువులలో రూ.19లక్షల 15 వేలకు చేపల పెంపకానికి సంబంధించిన హక్కులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేలంపాట దక్కించుకున్న తిరుపతి నర్సిములుతోపాటు.. వేలంపాటలో పాల్గొన్న వారిని సైతం శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ మత్స్య సంఘం అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్, వాకిటి అంజయ్య, చంద్రశేఖర్, వాకిటి శ్యామ్, మామిళ్ల కిష్టప్ప, గుంతలి శివకుమార్, కట్టా వెంకటేష్, అశోక్ కుమార్, సాయిలు మేస్త్రీ, వర్కూర్ ఆంజనేయులు, మామిళ్ల పృథ్వీరాజ్, ఈసరి అంజయ్య, మామిళ్ల క్రిష్ణ, మూర్తి, ఈసరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డికి ఘన నివాళి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ ,జగదీశ్వర్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్సీగా జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ పటిష్టత కోసం శ్రమించారని అన్నారు. దాదాపు 12 ఏళ్ల పాటు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నేతలు చంద్రకుమార్ గౌడ్, ఎన్పీ.వెంకటేశ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బి. మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, విజయ్ కుమార్, సాయిబాబా, అజ్మత్అలీ, రాములుయాదవ్, ఆవేజ్, లింగం నాయక్, గంజి ఆంజనేయులు, పీర్ సాధిక్, తాహెర్, కృష్ణయ్య,, పటేల్ వెంకటేష్, హక్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## పాల రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల పాడి రైతులు నుండి దాదాపు రోజుకు 30 వేల లీటర్ల పాలను విజయ డైరీ కి పంపిస్తారు. పాడి రైతులకు డైరీ నుండి 15 రోజులకొకసారి బిల్లులు చెల్లిస్తారు కానీ అనివార్య కారణాల వల్ల రెండు నెలలుగా,నాలుగు బిల్లులు ఇప్పటికీ రాలేదని,దీనివల్ల ఆవులకు బర్లకు దాణ,గడ్డి తీసుకురావడానికి,ఎక్కువ పాడి రైతులు ఆవులను బర్రెలను బ్యాంకులు ఇచ్చే రుణం ద్వారా కొంటారు కనుక ఆ కిస్తులు కట్టాలి ఇతర అనేక రకాలైన కుటుంబ ఖర్చులు ఉంటాయి కనుక ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకొని పాల రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను త్వరగా వచ్చేలా చూడాలని.అంటున్నారు ఉమ్మడి మహబూబ్ నగర్ విజయ డైరీ అధ్యక్షులు కసిరెడ్డి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కామారం నర్సింలు, పోమాల్ అధ్యక్షుడు నరేష్, నవాబు పేట్ అధ్యక్షులు అజర్ అలీ, రుద్రారం అధ్యక్షుడు శేఖర్, కాగా మహబూబ్ నగర్ విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ కవిత ను వివరణ కోరగా రెండు నెలలుగా నాలుగు బిల్లులు రావాల్సి ఉందని,రేపు గురువారం ఒక బిల్లును చెల్లిస్తామని,వచ్చేవారం మరొక బిల్లును చెల్లిస్తామని అన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్నదానం
### అన్నదాతలను సన్మానించిన ఆశ్రమ నిర్వాహకులు





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి కూతురు హన్సిణి రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలోని శ్రీ సత్యే శ్వర సేవా ఆశ్రమంలో బీఆర్ఎస్ రాజాపూర్ మండల యువత అధ్యక్షులు బంగారు వెంకటేష్, మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు కలిసి వృద్ధులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జన్మదినం సందర్భంగా తమ ఆశ్రమంలోని వృద్ధులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తూ అన్నదానం చేసేందుకు ముందుకు వచ్చిన బంగారు వెంకటేష్ తో పాటు విజయ్ మరికొందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ రాజాపూర్ మండలఅధ్యక్షులు బంగారి వెంకటేష్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ , జడ్చెర్ల యూత్ అధ్యక్షులు వీరేష్, కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్ అభిమన్యు యువసేన నాయకులు అజీమ్, బుర్ర అనిల్ కుమార్, బోయ రాజు జామల్పూర్ సురేష్ చిరంజీవి పార్టీ యూత్ వింగ్ నాయకులు, యువసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను డల్లాస్ చేస్తానని కల్లాస్ చేసిన కేసీఆర్
### - ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ ప్రభుత్వం
### - మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, సమన్వయ కర్త సతీష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అధికారంలోకి రాకముందు తెలంగాణను డల్లాస్ చేస్తానని ప్రగల్బాలు పలికి , గత పదేళ్లపాటు పాలన కొనసాగించి తెలంగాణను కేసీఆర్ కల్లాస్ చేశారని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ విమర్శించారు. తెలంగాణలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రజలను టిఆర్ఎస్ నాయకులు పరామర్శించకుండా కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తూ రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదని వారన్నారు. వనపర్తి పట్టణంలోని నందిహిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, సమన్వయకర్త సతీష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మంగళవారం మాజీ మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు చూస్తుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో అకాల భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లా అన్ని నియోజకవర్గాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు ఎవరికీ ఏ హాని జరగకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సమాచారం తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. కానీ మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులపై బట్ట కాల్చి మీదేసినట్టు మాట్లాడుతున్నారనీ ఎమ్మెల్యే మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గంలో అకాల వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయిన వారికి మనోధైర్యం ఇస్తూ లోతట్టు ప్రాంతంలో ఉన్న వారిని ఎప్పటికప్పుడు అధికారులను వెంట పెట్టుకుని నియోజకవర్గంలో చెరువులు, కుంటలు ఎక్కడ ఏ ప్రమాదం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు తక్షణ సహాయక చర్యలు చేస్తూ పర్యటిస్తున్నారని తెలిపారు. భారీ వర్షాలకు వరద బాధితులను టిఆర్ఎస్ నాయకులు పరామర్శించకుండా కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం జిల్లాలో ఒక యువ శాస్త్రవేత్త ఓ సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా రోడ్డు మార్గంలో వస్తు వర్షంలో చిక్కుకుపోయి పైనుంచి చెరువులు అకస్మాత్తుగా తెగడంతో ఆమె కొట్టుకపోయిందని బాధకరమైన సంఘటన అని, వరద బాధితులకు సానుభూతి సహాయ చర్యలు చేయకుండ దీన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడటం వారి నీచ బుద్ధిని ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉందనీ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజల దగ్గరికి వెళ్లి ఆ సమస్యను పరిష్కరిస్తున్నామనీ ఖమ్మంలో యువ శాస్త్రవేత్తను కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి లపై ఇంకొకసారి తప్పుడు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని తస్మాత్ జాగ్రత్త అని మాజీ మంత్రిని హెచ్చరించారు. గత ప్రభుత్వం తెలంగాణను డల్లాస్ చేస్తామని చెప్పి తెలంగాణను కల్లాస్ చేశారని ఆరోపించారు. కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు, చంద్ర కళ ఎల్ఐసి కృష్ణ , జంపన్న, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి రాజసింహారెడ్డి , సింగోటం నాయుడు, ఆయుబ్ ఖాన్, రాములు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## వరదనీటికి దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి - చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు నుండి కొల్లాపూర్ కు ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డు నిరంతరం కురుస్తున్న వర్షాలకు శేరిపల్లి వద్ద మరియు వెంకటాపురం గ్రామానికి సమీపాన నిర్మిస్తున్న బ్రిడ్జి నీ మరియు చెలిమిల్ల సమీపంలో నిర్మిస్తున్న కొత్త వంతెన దగ్గర తాత్కాలికంగా నిర్మించిన మట్టి రోడ్డు కోతకు గురి కావడం జరిగింది. వాటిని వెంటనే మరమ్మతులు చేసి ప్రయాణానికి సహకరించాలని సంబంధిత ఆర్ అండ్ బి అధికారితో మరియు ఏ ఈ తో ఫోన్లో మాట్లాడారు. అక్కడ ఉన్న రైతులు వరద నీరు రు వల్ల పంటలు దెబ్బ తిన్నాయని వాపోయారు.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి రైతులతో మాట్లాడుతూ అధైర్య పడవద్దు అని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,పి ఎ భాస్కర్,పాతపల్లి చంద్రశేఖర్ గద్దం వినోద్,గుమ్మడం వంశి గుమ్మడం అయ్యవారిపల్లి శేరిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బరువు తక్కువ ఉన్న పిల్లలను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించిన డాక్టర్, అంగన్వాడీ సూపర్వైజర్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని రంగా పురం కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ సూపర్వైజర్ అమృతమ్మ ఆధ్వర్యంలో బుధవారం శ్యామ్ మ్యామ్ అండర్వేర్ పిల్లలను బరువు తీసి వైద్య పరీక్షలు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించారు. తల్లిదండ్రులతోపాటు ఆసుపత్రికి పంపించారు. అనంతరం మాట్లాడుతూ వయసుతోపాటు పిల్లలు బరువు ముఖ్యమని అన్నారు. బరువు పెరగడానికి మంచి పోషక ఆహారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన, హెల్త్ సూపర్వైజర్ హనుమంతు ఏఎన్ఎంలు ఎల్లమ్మ, పార్వతి, అంగన్వాడి టీచర్ సంధ్య, చంద్రకళ, భారతి, సుగుణ, హలీమా, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి విజ్ఞానమేళాలో ప్రతిభ కనబరిచిన శిశుమందిర్ విద్యార్థులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో నిర్వహించిన జిల్లాస్థాయి విజ్ఞానమేళ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొన్న ఐదవ తరగతి విద్యార్థిని కుందనకు మీన్స్ ఆఫ్ ట్రాన్స్పోర్టేషన్ విభాగంలో ప్రథమ బహుమతి, రితికకు మోడల్ బేస్డ్ ఆన్ వేస్ట్ మెటీరియల్ విభాగంలో ప్రథమ బహుమతి,ఆరవ తరగతి విద్యార్థి మణిశంకర్ కు టైప్స్ ఆఫ్ ఏంజిల్స్ అంశంలో ప్రథమ బహుమతి, ఏడవ తరగతి విద్యార్థిని హన్సి నికి మోడల్ బేస్డ్ ఆన్ మోషన్ అంశంలోప్రథమ బహుమతి లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీలు మరియు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలి, మట్టి గణపతే మహాగణపతి, నీటి కాలుష్యము లేకుండ కాపాడుకుందాం - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల మరియు సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు పర్యావరణం పై అవగాహన కల్పించుట కొరకు గోడ పత్రికలను ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నజీమ్ అలీ అప్సర్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సజీనా మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ ప్రొఫెసర్ కి ఉత్తమ టీచర్ అవార్డు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డా ఎన్. కిషోర్ కు తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ టీచర్ అవార్డు వరించిందని బుధవారం పియు అధ్యాపకులు ఓ ప్రకటనలో తెలిపారు. కిశోరె ఎం ఎస్సి ,పి ఎచ్ డి కాకతీయ యూనివర్సిటీ లో పూర్తి చేసి, 2008 లో మైక్రోబయాలజీ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కెరీర్ ప్రారంభించారు.ఆయన అను నిత్యం విద్యార్థులతో మమేకం అవుతూ, వారి లో సృజ్జనాత్మక పెంపొందించి, వారి పరిశోధనల వైపు మల్లించేవారు. ఆయన గతంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ గా, చీఫ్ వార్డెన్ గా, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ గా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన చేసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లోప్రచురితం అయ్యాయి.అంతర్జాతీయ సెమినార్ లలో బెస్ట్ అవార్డ్స్ సైతం వచ్చాయి.ఔషద మొక్కల సంరక్షణ కోసం 10 లక్షల విలువైన ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వం నుంచి పొందారు. హైదరాబాద్ పలు వ్యవసాయ పరిశ్రమలకు సైంటిఫిక్ అడ్వైసర్ గా ఉన్నారు. బెస్ట్ టీచర్ అవార్డు పొందిన డా కిషోర్ ను రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

- అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పది,
- రక్తదానం పై ప్రజల కు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ ముగింపు సంబరాల సందర్భంగా జిల్లా ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం తరఫున ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. రక్తదానం చేసిన ఫోటో, వీడియో గ్రాఫర్లను జిల్లా కలెక్టర్ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆధునిక టెక్నాలజీతో రూపొందిన, అధునాతన ఫోటో మరియు వీడియో కెమెరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని, అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫోటో నే అని కలెక్టర్ అన్నారు ఫోటోగ్రాఫర్లు ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందు వరుసలో ఉండాలన్నారు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉన్న ఫోటోగ్రాఫర్లు, ఈ వీడియో గ్రాఫర్, అందరు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే విధంగా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. మనం ఆరోగ్యంగా ఉండాలని, ఇతరులకు రక్తదానం చేస్తామనే ధైర్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పదని చెప్పారు. రక్తం సరైన సమయంలో అందక పోవడం వల్ల ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. రక్త దానంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని. రక్త దానం అనేది ప్రతీ ఒక్కరూ చేయాల్సిన సామాజిక బాధ్యత అని తెలిపారు, 18 ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు ఉన్న వ్యక్తులు అందరూ రక్తదానం చేయవచ్చని సూచించారు. రక్తదానం చేస్తే నీరసంగా ఉంటారనేది అపోహ మాత్రమేనని పేర్కొన్నారు. రక్తం పెరగాలంటే ఆకుకూరలు, బెల్లం, మొలకెత్తిన విత్తనాలు, క్యారెట్ ,బీట్రూట్, వేరుశెనగ తినాలని చెప్పారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతినిధులు సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేతాజీ గౌడ్, వెంకట్, కేశవులు, గోవర్ధన్, విజయ్ గౌడ్, మల్లేష్, రాజు, కపిలవాయి రాజు, వెంకటేష్, నిర్మల దేవి, బూషిపాగ శ్రీను, వీరేందర్ గౌడ్, రెడ్ క్రాస్ కార్యదర్శి రమేష్ రెడ్డి, కుమార్, డాక్టర్ రోహిత్, సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్లా ఖాన్, ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** గత ఐదారు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు నష్టపోయినటువంటి పంటలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ మరియు సిపిఐ ప్రతినిధి బృందం క్షేత్రస్థాయి పర్యటన చేయడం జరిగింది తెలకపల్లి మండలంలోని పరిధిలోని బుధవారం పెద్దూరు పెద్దపల్లి గౌ రెడ్డి పల్లి మదనాపురం వివిధ గ్రామాలలో పర్యటించి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి రైతులకు జరిగినటువంటి నష్టాన్ని పూర్తిస్థాయి నివేదికలు రూపొందించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎకరాకు 10000 ఇస్తానన్న నష్టపరిహారాన్ని హర్షిస్తూనే పెరిగినసాగు ఖర్చులను దృష్టిలో ఉంచుకొనిఎకరాకు 25 వేల నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, తెలకపల్లి మండల కార్యదర్శి రవీందర్, జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి, వివిధ గ్రామాల రైతులు లింగం బిచ్చలు కురుమయ్య శివ కృష్ణ సుధాకర్ బండి శ్రీను కె, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతవాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లాలో గణేష్ పండుగ ను ప్ర శాతం గా నిర్వహించు కోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు ఈసందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా ప్రజల తో శాంతి కమిటీ సమావేశం నాగర్ కర్నూలు %ఋూ% శ్రీనివాస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీజిల్లా ప్రజలకు గణేష్ పండుగకు సంబంధించింది దిశా నిర్దేశాలు చేశారు. త్వరలో గణేష్ పండుగ రాబోతున్నది కావున జిల్లా ప్రజలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండాగణేష్ పండుగ ఉత్సవాలు ఎలా జరుపుకోవాలి ఎటువంటి సూచనలు పాటించాలి అనేదానిమీద అందరికీ దిశా నిర్దేశాలు చేయడం జరిగింది గణేష్ విగ్రహం పెట్టినవారు పక్కాగా ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకొని ఏర్పాటు చేసుకోవాలని అక్కడ 24 గంటలు ఒక వ్యక్తి పక్క ఉండే విధంగా చూసుకుని ఎటువంటి ఇన్ఫర్మేషన్ ఉన్న ఆ వ్యక్తికి తెలిసేలా మరియు ఏమైనా ప్రాబ్లం ఉన్న ఆ వ్యక్తి పోలీసు వారికి చెప్పే విధంగా ఉండాలని ఎటువంటి కమ్యూనల్ గొడవలు జరగకుండా మంచి భక్తిశ్రద్ధలతోగణేష్ విగ్రహం ఏర్పాటు చేసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజల ప్రజలను ఉద్దేశించి దిశా నిదేశాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ ,సిఐ కనకయ్య, నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ ఎస్ఐ లు అందరూ పాల్గొనడం జరిగింది, అలాగే దాదాపుగా 200 మంది ప్రజలు పాల్గొన్నారు అందులో ముస్లిం పెద్దలు, హిందువులు క్రిస్టియన్స్ పాల్గొని, ఈ ప్రోగ్రాం ని విజయవంతం చేయడం జరిగింది.

## పోషకాహారంతోనే ఆరోగ్యం

## - సిడిపిఓ భాగ్యమ్మ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పోషకాహారంతోనే తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని కల్వకుర్తి సిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు. పోషణ మాసం సందర్భంగా ఆదివారం శివాలయం వీధి పటాన్ వాడి సెంటర్లలో వేడుకలు ఆదివారం శివాలయం వీధి పటాన్ వాడి సెంటర్లలో సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ ఈ రోజువారీ తినే ఆహారంలో మార్పు ఉండాలని సూచించారు, పండ్లు కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా ఉండే విధంగా ఆహారం తీసుకోవాలని తెలిపారు, చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ యశోద, నాగమణి, అంగన్వా టీచర్స్ శివలీల, మల్లమ్మ, ఆశ వర్కర్స్ ఇందిర తదితరులు ఉన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్, నవాబ్‌పేట
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757